www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI


పెమ్మసానికి కేంద్ర మంత్రి పదవి ఇవ్వడంతో గుంటూరులో టీడీపీ శ్రేణుల ర్యాలీ

సోమవారం | 10-6-2024 | Guntur | Vijayawada Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | గుంటూరు సిటీ



పెమ్మసాని.. అనే నేను

కేంద్ర మంత్రివర్గంలో చంద్రశేఖర్

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము
- కలిసొచ్చిన అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం
- ఏపీ రాజకీయాల్లో తొలి అడుగే సంచలనం

గుంటూరు, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్.. ఓ సంచలనం. ఓ ప్రభంజనం. తొలి అడుగు పేరుతో రాజకీయ రంగ ప్రవేశం చేసి సంచలనం సృష్టించారు. నామినేషన్‌తోనే హోరెత్తించారు. ఆస్తుల ప్రకటనతో జాతీయ స్థాయి దృష్టిని ఆకర్షించారు. గుంటూరు లోక్‌సభ చరిత్రలో 3.44 లక్షల భారీ ఓట్ల మెజార్టీతో విజయఢంకా మోగించారు. తొలి అడుగే కేంద్ర మంత్రిగా గుంటూరు వాణిని లోక్ సభలో వినిపించే అవకాశం దక్కించుకున్నారు. పెమ్మసాని అనే నేను.. పేరుతో ఎన్నికలకు ముందు గుంటూరు లోక్‌సభ పరిధిలో పెద్దఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన డాక్టర్ పెమ్మ సాని చంద్రశేఖర్ అన్నట్లుగానే ఆదివారం ప్రధానమంత్రి మోదీతో కలిసి రాష్ట్రపతి భవన్‌లో కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అమెరికా నుంచి నేరుగా గుంటూరు జిల్లా కు వచ్చిన పెమ్మసాని కూటమి అభ్యర్థిగా టీడీపీ తరఫున ఎంపీ టిక్కెట్ దక్కించుకుని ప్రజల్లోకి వెళ్లారు. అఖండ మె జార్టీ సాధించారు. పైగా అంతర్జాతీయంగా వైద్యరంగంలో ఆయనకున్న పేరు ప్రతిష్ఠలు మోదీ మంత్రివర్గంలో స్థానం సంపాదించేలా చేశాయి.

బుర్రిపాలెం నుంచి అమెరికాకు..

గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామానికి చెందిన పెమ్మసాని సాంబశివరావు, సువర్చల కుమారుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్. తండ్రి సాంబశివరావు వ్యాపార రీత్యా నరసరావుపేటలో స్థిరపడ్డారు. చంద్రశేఖర్ పదో తరగతి వరకు నరసరావుపేట మున్సిపల్ స్కూల్‌లో, ఇంటర్మీడియట్ గుంటూరులో అభ్యసించారు. ఎంసెట్‌లో 60 వేల మంది విద్యార్థులతో పోటీపడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర స్థాయిలో 27వ ర్యాంకు సాధించి ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. పీజీ చదివేందుకు అమెరికా వెళ్లిన ఆయన అక్కడి యునైటెడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ ఎగ్జామ్(యూఎస్ఎంఎల్ఈ) పూర్తి చేయడంలో వసతి, శిక్షణకు అధిక వ్యయభారం వంటి అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. కేవలం శిక్షణ ఖర్చు లెక్కిస్తే 2001లో నాటి అమెరికా లెక్కల ప్రకారమే 5 వేల డాలర్లు. గ్రామీణ ప్రాంతాల నుంచి అమెరికాకు కోటి ఆశలతో వచ్చి ఎన్నో వ్యయప్రయాసలకు లోనయ్యే పేద విద్యార్థులు ఎవరూ భవిష్యత్తులో తనలా ఇబ్బందులు పడకూడదని పెమ్మసాని భావించారు. తాను శిక్షణ కోసం రూపొందిం చుకున్న మెటీరి యల్‌ను ముద్రించి అందరికీ ఉపయోగపడేలా చేశారు. తన సతీమణి డాక్టర్ శ్రీరత్న, సోదరులు రవిశంకర్, కోనేరు శ్రీకాంత్‌ల సహకారంతో మెటీరియల్‌ను పుస్తకరూపంలో కంప్యూటరీకరించి అంతర్జాలంలో పెట్టారు. వైద్య విద్యారంగం నుంచి దానికి స్పందన లభించింది. పెమ్మసాని తన పీజీ జనరల్ గైసింగర్ వైద్య కేంద్రం నుంచి పూర్తి చేయడమే కాకుండా అక్కడ కూడా అత్యధిక మార్కులు సాధించి అమె రికాలో సైతం తన ప్రతిభను చాటుకున్నారు. పీజీ శిక్షణ సమయంలో సైతం అమెరికాలో జరిగిన వైద్య విద్య విజ్ఞాన పోటీల్లో వరుసగా రెండుసార్లు అవార్డులు అందుకున్నారు. తదనంతరం జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీలోని సైనై హాస్పిటల్‌లో ఐదేళ్లు వైద్య విద్యా బోధకుడిగా, ఫిజీషియన్‌గా సేవలందించారు. అమెరికాలో లైసెన్సింగ్ ఎగ్జామ్స్‌కు హాజర య్యే విద్యార్థుల కోసం యూ వరల్డ్ పేరుతో ఆన్‌లైన్ శిక్షణ సంస్థని స్థాపించారు. దీంతో అనతికాలంలోనే ఆయన అమె రికాలో మంచి ఖ్యాతి గడించారు.

అమెరికన్ పౌరసత్వం కాదని..

అమెరికాలో సుదీర్ఘకాలం ఉన్నా అక్కడి ప్రభుత్వం పౌరసత్వం ఇస్తామన్నా తీసుకోలేదు. ఎప్పటికైనా పుట్టిన గడ్డకు సేవ చేయాలన్న సంకల్పం ఆయనలో ఉంది. ప్రజాసేవపై ఆసక్తి ఉన్న డాక్టర్ పెమ్మసాని అమెరికా నుంచే టీడీపీ సంక్షే మ కార్యక్రమాలకు బాసటగా నిలిచారు. ఈ క్రమంలో 2010 నుంచి టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం తరఫున పని చేశారు. పెమ్మసాని ఫౌండేషన్ ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లాలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పాదయాత్ర సమయంలో చంద్రబాబునాయుడు స్వయంగా చూశారు. డాక్టర్ పెమ్మసా నిని రాజకీయాల్లోకి వచ్చి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలవా లని చంద్రబాబు ఆహ్వానించారు. చంద్రబాబు కోరిక మేరకు 2014లో నరసరావుపేట లోక్‌సభ స్థానం నుంచి పోటీకి సిద్ధ మవగా చివరి దశలో నెలకొన్న రాజకీయ పరిణామాల నేప థ్యంలో పెమ్మసానికి అవకాశం దక్కలేదు. ఈ దఫా ఎన్నికల్లో గల్లా జయదేవ్ తాత్కాలికంగా రాజకీయాలకు విరామం తీసుకోవడంతో పెమ్మసానికి అవకాశం దక్కింది. ఇప్పటికే నిర్వహించినసేవా కార్యక్రమాలు పెమ్మసానికి ప్లస్ పాయింట్ అయ్యాయి. తొలిసారి లోక్‌సభకు ఎన్నికైనా కేంద్ర మంత్రిగా ప్రజలకు సేవ చేసే అవకాశం పెమ్మసానిని వరించింది.

28 ఏళ్ల తర్వాత ...

గత కొన్ని పర్యాయాలుగా కేంద్ర మంత్రివర్గంలో ఉమ్మడి గుంటూరు జిల్లాకు స్థానం లేకుండా పోయింది. టీడీపీ తరఫున 1996లో డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. యూపీయే-1లో బాపట్ల నుంచి ఎన్నికైన దగ్గుబాటి పురందేశ్వరి, యూపీయే-2లో పనబాక లక్ష్మి కేంద్ర మంత్రులుగా బాధ్యతలు నిర్వహించారు. 2014 నుంచి 19 వరకు పదేళ్లలో జిల్లా నుంచి ఎన్నికైన ఎంపీలలో ఏ ఒక్కరికి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కలేదు. మళ్లీ ఇప్పుడు గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రూపంలో కేబినెట్ బెర్తు లభించింది. ఉమ్మడి గుంటూరు జిల్లా వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం తప్పనిసరి. పెండింగ్‌లో ఉన్న ఆర్‌వోబీలు, ఆర్‌యూబీలు, మంగళగిరి ఎయిమ్స్‌లో పెండింగ్ పనులకు కేంద్రం సహకారం కావాలి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి హోదాలో డాక్టర్ పెమ్మసాని రాబోయే ఐదేళ్లలో ఉమ్మడి గుంటూరు జిల్లా రూపురేఖలే మారుస్తారన్న ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తపరుస్తున్నారు.

అధినేతల సమక్షంలో..


కేంద్ర మంత్రిగా ప్రమాణం చేస్తున్న పెమ్మసాని

'డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అనే నేను.. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతా..' అంటూ ఆంగ్లంలో గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ రాష్ట్రపతి భవన్ ముంగిట ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార వేదికపై కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం ఆదివారం చేశారు. ప్రధానమంత్రిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోదీ, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుతో పాటు ఏడు దేశాల అధ్యక్షులు, దేశ, రాష్ట్ర నాయకుల సాక్షిగా ఆయన ఈ ప్రమాణస్వీకారం నిర్వహించారు. ప్రమాణ స్వీకారం అనంతరం డాక్టర్ పెమ్మసాని స్పందిస్తూ చంద్రబాబు వైపు చూస్తూ నమస్కరించారు. ఆయన ప్రమాణ స్వీకారం చేసినంత సేపు గుంటూరు ప్రజలు టీవీలకు అతుక్కు పోయారు. దాదాపు 45 ఏళ్ల తర్వాత గుంటూరు లోక్‌సభ స్థానానికి కేంద్ర మంత్రి పదవిని తీసుకొచ్చిన పెమ్మసానికి జిల్లావాసులు, టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు.

పనులు.. పర్యటనలు

ఐదేళ్లు శ్మశానంలా మారిన రాజధాని అమరావతిలో పనుల హడావుడి.. అధికారుల పర్యటనలతో సందడి నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే రాజధాని ప్రాంతం సరికొత్త కళను సంతరించుకుంది. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ రాజధాని గ్రామాల్లో పర్య టించి జరుగుతున్న పనులను పరిశీలించారు.




● ఉద్దండ్రాయునిపాలెంలో అమరావతి నమూనాను పరిశీలిస్తున్న సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్


రాజధానిలో ముళ్లకంచెలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లకు
ఉమ్మడి గుంటూరు జిల్లా అధికారులకు బాధ్యతలు

గుంటూరు, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు, ఇతర మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని బుధవారం విజయవంతంగా నిర్వహించేందుకు ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన పలువురు అధికారులకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఆయా అధికారులను తక్షణమే రిలీవ్ చేయాల్సిందిగా కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదివారం ఆదేశాలు అందాయి. పల్నాడు జిల్లా నుంచి గురజాల ఆర్‌డీవో గాజులపల్లి వెంకట రమాకాంత్ రెడ్డి, నరసరావుపేట, సత్తెనపల్లి ఆర్డీవోలు సరోజిని, మురళీకృష్ణ, కేఆర్ఆర్‌సీ పల్నాడు ఎస్‌డీసీ కుముదినిసింగ్, పులిచింతల ఎస్‌డీసీ శ్రీరాములు, డిప్యూటీ కలెక్టర్ కందుల శ్రీరాములును నియమించారు. గుంటూరు ఆర్‌డీవో శ్రీకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ స్వాతి, కేఆర్ఆర్‌సీ ఎస్‌డీసీ గంగరాజు, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈడీ గడ్డిపాటి అనీల్‌కుమార్, సీసీఎల్ఏ సీఎంఆర్‌వో పీడీ పనబాక రచన, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శిరీష, అదనపు పీఎస్ నాగార్జునరెడ్డి, మెప్మా పీడీ కావేటి వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ఏ ఏపీసీ విజయలక్ష్మి, ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జేఎస్ఆర్ శివరావు, సీసీఎల్ఏ అసిస్టెంట్ సెక్రెటరి వెంకటరత్న సాయిబాబాలను నియమించారు.




డల్లాస్ నగరంలో నిర్వహించిన రామోజీరావు సంస్మరణ సభలో పాల్గొన్న గుంటూరు జిల్లాకు చెందిన ఎన్ఆర్ఐలు

రామోజీరావు మృతి తెలుగుజాతికి తీరనిలోటు

● కాకతీయసేవాసమితి, డల్లాస్ అమెరికా

గుంటూరు, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలుగుజాతి కీర్తిని విరజిమ్మిన ఆదర్శ మూర్తి రామోజీరావు అని కాకతీయ సేవాసమితి డల్లాస్ అమెరికా నిర్వాహకులు కొనియాడారు. రామోజీగ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు సంస్మరణ సభను డల్లాస్ నగరంలోని ఫ్రిస్కోలో కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ఎన్నారైలు మాట్లాడుతూ రామోజీరావు సామాన్య రైతు కుటుంబంలో జన్మించి పట్టుదలతో అనేక సంస్థలను స్థాపించి ఎందరికో ఉపాధికల్పించి సమాజసేవ చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అలాంటి వ్యక్తి మరణం తెలుగు ప్రజలకు తీర్చలేని లోటన్నారు. ఆయన మృతిపై వారి కుటుంబ సభ్యులకు, రామోజీ గ్రూపు సంస్థలలో పనిచేసేవారికి ఎన్నారైలు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.


రాజధాని శంకుస్థాపన ప్రదేశంలో జైఅమరావతి అంటూ నినాదాలు చేస్తున్న న్యాయవాది రవీంద్ర, రాజధాని మహిళలు, న్యాయవాదులు

రాజధాని అమరావతి రైతుల సేవలు

చరితార్థమైనవి

● సీనియర్ న్యాయవాది చిగురుపాటి రవీంద్ర

తుళ్లూరు, జూన్ 9: అమరావతి రాజధాని రైతుల సేవలు చరితార్థమైనవని సీనియర్ న్యాయవాది చిగురుపాటి రవీంద్ర అన్నారు. రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ఉద్దండ్రాయుపాలెం గ్రామానికి రవీంద్రబాబు, గుంటూరు బార్ అసోసియేషన్ న్యాయవాదు లు, మహిళా రైతులు, రమణా కళాకారుల బృందం సందర్శించారు. మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు ఆదివారం ఆయన అమరావతి శంకుస్థాపన చేసిన ప్రదేశానికి రావటం కారణం ఒకటేనన్నారు. అమరావతి అభివృద్ధికి కేంద్రం సాయం కోరుతున్నామన్నారు. భూములిచ్చిన రైతుల త్యాగాలు, వారి శాంతియుత పోరాటం, కూట మి గెలవటానికి ఒక కారణమని రవీంద్ర ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చించామని, చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం అనంతరం రాజధాని అభివృద్ధి పనులు మరింత వేగం గా జరుగుతాయని సీఎస్ నీరబ్‌కుమార్ చెప్పారని రవీంద్ర తెలిపారు.

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➡ చేబ్రోలులోని మా స్కూలు నందు 6th క్లాస్ నుండి 10th క్లాస్ వరకు ఫిజిక్స్ మరియు గణితం బోధించటానికి అనుభవం కలిగిన టీచర్స్ కావలెను. సెల్: 9642254839.
AJG-191179

➡ Wanted teachers1st to 5th All subjects, 6th to 10 th physics and Hindi, Siddhartha E.M School, venkata krishna puram :-9948345126
AJG-191273

అమ్మకము

➡ చిలకలూరిపేటలో అన్ని వసతులతో కూడిన A/C ఫ్యామిలీ రెస్టారెంట్ లీజుకు / అమ్మకమునకు ఇవ్వబడును. ఫోన్ నెం: 9346591732.
AJG-191131

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➡ బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర: 88024 89999
AJB-182149

రియల్ ఎస్టేట్

➡ అమరావతి రోడ్డు, తాడికొండ అడ్డరోడ్డు దగ్గరలో CRDA ప్లాట్స్ కలవు. సంప్రదించండి: RAVI - 9059440723
AJG-191134

EDUCATION

➡ Degree Admissions Online from 18, June. BSc Comp Sci / Electronics, BCom Comp App, BA Econ/ Hist/ Spec English BBA, PLNM Degree college, Opp ANU 9177408565.
AJG-191133

ఆయుర్వేదం

➡ అంగస్తంభన లేకపోవటం, సెక్స్‌లో ఎక్కువసేపు చేయలేక పోవడం, అంగం లావుగా, ధృడంగా, బలంగా ఉండుటకు మూలికాఔషధం. వయస్సు పై బడిన వారు కూడా వాడవచ్చు. డా.సి.హెచ్. రామకృష్ణ VJA. సెల్: 84650 56299
AJB-177

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం:
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 99639 84109
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 91103 23914
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్: 99854 11214

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

రాజధాని అమరావతిలో జంగిల్ క్లియరెన్స్

● వందకు పైగా జేసీబీలతో శరవేగంగా పనులు

తుళ్లూరు, జూన్ 9: రాజధాని అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులు ఊపందుకున్నాయి. ఇప్పటికే వందకు పైగా జేసీబీ యంత్రాలు కంప, పిచ్చి చెట్లను తొలగించే పనులలో దుమ్మురేపుతున్నాయి. రాత్రిళ్లు కూడా యంత్రాలు పనులు చేస్తున్నాయి. మాస్టర్ ప్లాన్ ప్రకారం 217 చదరపు కిలోమీటర్ల రాజధాని అమరావతిలో 32 పెద్ద రోడ్లను నిర్మాణం చేయటానికి టీడీపీ ప్రభుత్వం సంకల్పించింది. అవి వివిధ దశలలోకి వచ్చాయి. ఈలోపు వైసీపీ ప్రభుత్వం వచ్చి ఆ పనులు ఆగిపోయాయి. ఆయా రోడ్ల వెంట ముళ్లపొదళ్లను యంత్రాలు తొలగిస్తున్నాయి. ప్రధాన రోడ్ల నిర్మాణం పూర్తి చేసి రైతుల ప్లాట్లలో అభివృద్ధి పనులు చేయటానికి సీఆర్డీఏ అధికారులు ప్రణాళికలు చేస్తున్నారు. ఆదివారం రాజధానిలో భవన నిర్మాణాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ పరిశీలించారు. జంగిల్ క్లియరెన్స్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. స్ట్రీట్ లైట్లు రాజధానిలో వెలుగులు జిమ్మాలని ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వం ఆర్-5జోన్‌ను క్రియేట్ చేసి మాస్టర్‌ప్లాన్‌ను విచ్చినం చేయటానకి ప్రయత్నించింది. దానిని రైతులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి అడ్డుకున్నారు. దీనిపై తగిన విధంగా చర్యలు తీసుకుంటామని సీఎస్ పేర్కొన్నారు. సీఆర్డీఏ కమిషనర్ వివేక్‌యాదవ్, ఇంజనీరింగ్ అధికారులు సీఎస్‌తో పాటు ఉన్నారు.


రాజధాని రైతులతో మాట్లాడుతున్న సీఎస్ నీరబ్‌కుమార్



రాజధాని ప్రాంతంలో జంగిల్ క్లియరన్స్ పనులు సాగుతున్న దృశ్యం

పెమ్మసానికి కేంద్రమంత్రి పదవి.. తమ్ముళ్ల సంబరాలు

గుంటూరు, జూన్ 9(ఆంధ్రజ్యోతి): గుంటూరు పార్లమెంటు సభ్యుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర సహాయ మంత్రిగా నియమితులైన సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు చేసుకున్నారు. గుంటూ రు విద్యానగర్ టీడీపీ కార్యాలయం నుంచి కొరిటెపాడు ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పాలా భిషేకం చేసి, కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా కనపర్తి మాట్లా డుతూ గుంటూరు పార్లమెంటు నుంచి ఎన్నికైన పెమ్మసానికి మంత్రి పదవి లభించటం జిల్లా ప్రజల అదృష్టమని అన్నారు. వేల కోట్ల సంపాదనను వదిలేసి జన్మభూమిపై మమకారంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులతో పాటు, అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏపీలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. మాజీ మంత్రి విడదల రజినితోపాటు ఉమ్మడి జిల్లాలోని వైసీపీ శాసనసభ్యులంతా అధికారాన్ని అడ్డుపెట్టుకొని భారీ అవినీతికి పాల్పడ్డారని, వాటన్నింటిపై విచారణ జరిపి వారి అవినీతి ని ప్రజలముందు పెట్టాలని కోరారు. ముఖ్యంగా అంబటి రాంబాబు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పీజీఎఫ్ కిలారి రోశయ్య, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లా బ్రహ్మానాయుడు, కాసు మహేష్ రెడ్డి, అన్నాబత్తుని శివకుమార్ తదితరులు భారీ అవినీతికి పాల్పడటంతో పాటు టీడీపీ కార్యకర్తలను తీవ్రంగా వేధించి, తప్పుడు కేసులు పెట్టి జైళ్లలో వేయించారని వారిపై విచారణ జరపాలని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక చోట్ల వైసీపీ నేతలు దౌర్జన్యంగా ఆక్రమించిన స్థలాలు, పొలాలు బాధితులు తిరిగి సొంతం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో కూడా బాధితులకు న్యాయం జరిగే విధంగా నూతన మంత్రులు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరరావు, నూకవరపు బాలాజీ, లంకా ఉదయ్, కిరణ్ రెడ్డి, షేక్ ఖాసీం, పఠాన్ అస్మతుల్లా, గుడిపాటి రమేష్, నున్నా సురేష్, యలవర్తి శ్రీనివాస్, మర్రిపూడి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న కనపర్తి శ్రీనివాసరావు తదితరులు


విజేతగా నిలిచిన సెంట్రల్ జోన్ కృష్ణా జిల్లా మహిళల జట్టు

ఏసీఏ సెంట్రల్ జోన్ విజేత కృష్ణా జిల్లా

మంగళగిరి సిటీ, జూన్ 9: ఏసీఏ అండర్-19 మహిళల అంతర్ జిల్లాల ట్రోఫీ విజేతగా కృష్ణా జిల్లా జట్టు నిలిచింది. గుంటూరు జిల్లా పేరేచర్లలో ఆదివారం గుంటూరు, కృష్ణాజిల్లాల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కృష్ణాజట్టు టాస్‌గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జిల్లా జట్టు 38.1 ఓవర్లలో 118 పరుగులకు ఆలౌటయింది. హాసిని 31, సాయిదీప్తి 22 పరుగులు చేయగా, కృష్ణా బౌలర్ జాస్రా మెహెక్ 28 పరుగులిచ్చి 4 వికెట్లు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జిల్లా జట్టు 25 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 119 పరుగులు సాధించి ఘనవిజయం నమోదు చేసింది. గౌతమి 50, మెహెక్ 47, లహరి 38 పరుగులు సాధించారు. 6 పాయింట్లతో కృష్ణా విజేతగా నిలవగా, 4 పాయింట్లతో గుంటూరు ద్వితీయ స్థానంలో నిలిచింది.

కారు, ద్విచక్ర వాహనం పరస్పరం ఢీ

● ఇద్దరు యువకులు మృతి

మాచర్ల రూరల్, జూన్ 9: కారు, ద్విచక్ర వాహనం పరస్పరం ఢీకొని ఇరువురు యువకులు మృతిచెందిన ఘటన శనివారం అర్ధరాత్రి మాచర్ల మండలం భైరవునిపాడు సమీపంలో చోటుచేసుకుంది. మాచర్ల పట్టణానికి చెందిన పల్లపోలు లోకేష్‌రెడ్డి (20), కూరపాటి హర్షవర్ధన్ (18) ద్విచక్ర వాహనంపై సాగర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మధ్యంలోని భైరవునిపాడు సమీపంలోకి రాగానే ఎదురుగా మాచర్ల వైపు నుంచి వస్తున్న కారు పరస్పర ఢీకొన్నాయి. తీవ్ర గాయాలపాలైన లోకేష్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందగా, హర్షవర్ధన్‌ను మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. చికిత్స పొందుతూ హర్షవర్ధన్ కూడా మృతిచెందారు. కాగా మృతులు లోకేష్‌రెడ్డి బీటెక్ చదువుతుండగా, హర్షవర్ధన్ ఇంటర్మీడియట్ ఫస్టియర్ పూర్తిచేశాడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


లోకేష్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)


హర్షవర్ధన్ (ఫైల్‌ఫోటో)

సందేశాత్మకంగా నాటిక పోటీలు

పొన్నూరుటౌన్, జూన్9: పొన్నూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో 2వ రోజు నాటికల పోటీలు సదేశాత్మకంగా సాగాయి. కంచర్ల సూర్య ప్రకాశ్ రచనలో కొల్లా రాధాకృష్ణ దర్శకత్వంలో హైదరాబాద్ కళాంజలి వారి రైతే రాజు నాటికను ప్రదర్శించారు. రెండ నాటికగా చిలకలూరిపేట డి అమెచ్యూర్ డ్రమెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాడనున్నాడో, ఎక్కడున్నాడో నాటికను ప్రదర్శించారు. మూడో నాటికగా శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరి వారి కౌశల్య, సుప్రజ, రామ అనే నాటికను ప్రదర్శించారు. హైదరాబాద్‌కు చెందిన రేటూరి తరణి, చెల్లాదేవాంషి నాయుడు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం ఆకట్టుకుంది. ఆహ్వాన నాటక పోటీలను తిలకించేందుకు పొన్నూరు, పరిసర ప్రాంతాలకు చెందిన నాటక రంగప్రియులు నాటిక పోటీలకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.


నాటిక పోటీలోని ఒక సన్నివేశం

కానిస్టేబుల్‌పై దాడి..

● ఇద్దరు యువకులు అరెస్టు

చిలకలూరిపేట, జూన్ 9: చిలకలూరిపేట అర్బన్ పరిధిలో సీఆర్ కాలనీకి సమీపంలో రెండు రోజుల కిందట పోలీసు కానిస్టేబుల్‌పై దాడి సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అర్బన్ పోలీసులు ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం నాదెండ్ల పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కోట వెంకట నాగ మహేంద్ర విధులు ముగించుకొని తన ఇంటికి తిరిగి వస్తుండగా ఈ దాడి జరిగింది. ఆ సమయంలో ముగ్గురు యువకులు మద్యం తాగి బైక్‌పై కానిస్టేబుల్‌కు ఎదురు వచ్చారు. కానిస్టేబుల్‌ను చూసి భయపడిన ఆ యువకులు బైక్‌పై నుంచి కిందపడ్డారు. కానిస్టేబుల్ సమీపంలోకి వచ్చాక నీవలనే మేం కిందపడ్డాం అని కానిస్టేబుల్‌తో పేచీకి దిగారు. అనంతరం వారు అతడిని రాళ్ళతో కొట్టారు. గాయపడిన కానిస్టేబుల్‌ను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. ఈ కేసులో దాడి చేసిన మార్టూరు మండలం ఇసుక దర్శికి చెందిన ఇద్దరు సోదరులు మొలతోటి రాము, మొలతోటి లక్ష్మణ్‌లను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. అర్బన్ ఎస్ఐ జీ పుల్లారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెలుగుచూస్తున్న ఎంఈవో బాగోతాలు

● సేఫ్ షాప్ పేరుతో మల్టీలెవల్ మార్కెటింగ్

● ఉపాధ్యాయులను బలవంతంగా మార్కెటింగ్ రొంపిలోకి ..

పొన్నూరుటౌన్, జూన్9: ప్రభుత్వం ఉద్యోగంలో ఉండి వైసీపీకి అంటకాగుతూ సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులు పెట్టిన విద్యాశాఖ అధికారి ఉదంతం పొన్నూరు ప్రాంతంలో సంచలనంగా మారింది. ఎంఈవో శోభచంద్ ప్రైవేటు వ్యాపారం నిర్వహించడాని ఉపాధ్యాయ సంఘాలు తాజాగా వెలుగులోకి తీసుకువచ్చాయి. సేఫ్ షాప్ అనే మల్టీలెవల్ మార్కెటింగ్ కంపెనీలో చేరటమే కాకుండా ఆ సంస్థ వ్యాపార కార్యకలాపాల్లో చేరాలని తన పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను బలవంతపెట్టి ఒత్తిడిపెట్టి చేర్చినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ వ్యాపారంలో చేబ్రోలుకు చెందిన ఓ ఉపాధ్యాయుడు, వడ్డిముక్కల గ్రామంలో పనిచేస్తున్న మరో ఉపాధ్యాయుడిని వినియోగించుకుని ఉపాధ్యాయులపై వత్తిడి చేయటమే కాకుండా వారిని ఈ వ్యాపారంలోకి భాగస్వాములుగా చేర్చుకున్నారు. ఈ వ్యాపారంలో ముందంజలో ఉన్న ఎంఈవోకు సదరు సేఫ్ షాప్ వ్యాపార సంస్థ విదేశీ ప్రయాణ సౌకర్యాలను ఉచితంగా కల్పించినట్లు సమాచారం. ఈ సంస్థ ద్వారా ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ యానం చేసినందుకే విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదుల అందాయి. ఈ ఫిర్యాదులు ఆధారంగా ఆర్‌జేడి షోకాజ్ నోటీలు జారీ చేశారు. తనకు ఉన్న పలుకు బడిని ఉపయోగించి విద్యాశాఖ ఉన్నతాధికారులపై వత్తిడి తేవటంతో కేవలం ఇంక్రిమెట్లు కట్ చేసి చర్యలు ఉపక్రమించకుండా విద్యాశాఖ అధికారులు మిన్నకుండి పొయ్యారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

టీడీపీ నేత ఇంటిపై దాడికి యత్నం

తుళ్ళూరు, జూన్ 9: దళిత టీడీపీ నేత పులి చిన్నా ఇంటిపైకి శనివారం రాత్రి పది గంటల సమయంలో వైసీపీ శ్రేణులు దాడికి ప్రయత్నించారు. ఈ మేరకు ఆదివారం చిన్నా పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ అనుచరులతో తనకు ప్రాణహాని ఉందని, గతంలో కూడా దాడి చేశారని చిన్నా ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి మీదకు వచ్చినా పోలీసులు ఉండి కూడా వారించలేకపోయారు. నందిగం సురేష్ కుటుంబ సభ్యులు, అనుచరులు అడ్డగోలుగా ఉద్దండ్రాయునిపాలెంలో వ్యవహరిస్తున్నారని చిన్నా తెలిపారు. తుళ్ళూరు సీఐ సుభానికి ఫిర్యాదును అందజేశానన్నారు. ఇంటి మీదకు వచ్చిన దృశ్యాలు వీడియోలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయని పోలీసులకు అందజేశానని చెప్పారు.

ప్రబలిన డయేరియా.. ఒకరు మృతి

● చికిత్స పొందుతున్న మరో ముగ్గురు..

రెంటచింతల, జూన్ 9: రెంటటచింతల వడ్డెర బావి సమీపంలో డయేరియా ప్రబలింది. ఒకే బజారులో వాంతులు, విరేచనాలుతో బాధపడుతుండగా అందులో ఓ వ్యక్తి ఆదివారం వేకువ జామున మృతి చెందాడు. మరో ముగ్గురు మాచర్ల ,పిడుగురాళ్లలోని ప్రయివేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. సేకరించిన వివరాలిలా వున్నాయి.. కాలనీకి చెందిన పేరూరి చిన చంద్రయ్య(72) శనివారం మధ్యాహ్నం నుంచి వాంతులు విరేచనాలతో బాధపడు నీరసించి ఆదివారం వేకువ జామున ప్రాణాలిడిచారు. అతని ఇంటికి ఎదురుగా వున్న యామర్తి తిరుపతమ్మ ఆమె కూతురు హవేలీ కూడా డయేరియా బారిన పడ్డారు. వెంటనే పిడుగురాళ్లకు తరలించి ప్రయివేట్ వైద్యశాలలో చికిత్స చేయిస్తున్నారు. ఆత్మకూరి లక్ష్మయ్య కూడా వాంతులు, విరేచనాలతో బాధపడుతుంటే శనివారం రాత్రి మాచర్లకు తీసుకెళ్లి చికిత్స చేయిస్తున్నారు. పంచాయతీ ఓవర్ హెడ్ ట్యాంక్‌లో పాకుడు పట్టి ఉందని పలువురు చెబుతున్నారు. తక్షణమే స్పందించి మెడికల్ క్యాంప్ నిర్వహించి డయేరియా వ్యాపించకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


చినచంద్రయ్య (ఫైల్)

టీడీపీ, వైపీసీ శ్రేణుల మధ్య ఘర్షణ

● ఇరు వర్గాల వారిపై కేసులు

రాజుపాలెం,జూన్9:మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పులిబండ్ల సాంబశివరావు స్థానికంగా ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూర్చొని ఈనెల 12వ తేదీన జరగనున్న నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లపై పార్టీవారితో చర్చిస్తున్నారు. అదే సమయంలో దంతాల వెంకటేష్, పులిబండ్ల అవినాష్‌లు కార్యాలయం వద్దకు వచ్చి గొడవపడగా అవినాష్ తరుపున బంధువులు కార్యాలయం వద్దకు వచ్చి వెంకటేష్‌పై దాడికి దిగారు. మాకార్యాలయం ముందు గొడవెందుకు చేస్తున్నారని పులిబండ్ల సాంబశివరావు ప్రశ్నించటంతో ఆయనపై కూడా దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న సాంబశివరావు బంధువులు, అనుచరులు అవినాష్ బంధువులపై దాడి చేశారు. ఇరు పార్టీల వారు ఇచ్చిన ఫిర్యాదుపై మేరకు స్థానిక ఎస్ఐ షామీర్ బాషా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బెల్లంకొండలో టీడీపీ నేతకు తీవ్ర గాయాలు

బెల్లంకొండ: బెల్లంకొండ మండలం మన్నె సుల్తాన్‌పాలెం గ్రామంలో ఆదివారం సాయంత్రం ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. టీడీపీకి చెందిన నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గెలుపొందిన సందర్భంగా గ్రామంలో సంబరాలు జరుపుకుంటున్నారు. అది ఓర్చుకోలేని వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ కార్యకర్తలను పదజాలంతో దూషించటంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో మన్నె సుల్తాన్‌పాలెం గ్రామానికి చెందిన వైసీపీనేత శ్రీనివాసరెడ్డి తలకు, చేతులకు, కాళ్ళకు గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ రాజేష్ సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెల్లాచెదురుచేశారు. గ్రామంలో 144వ సెక్షన్ అమల్లో ఉంది. క్షతగాత్రుడిని 108లో సత్తెనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

వేల్పూరు(శావల్యాపురం), : మండలంలోని వేల్పూరు గ్రామంలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఆదివారం ఘర్షణ జరిగింది. ఎస్ఐ చల్లా సురేష్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన టీడీపీ వర్గీయులు కొందరు గంటవారిపాలెం వైజంక్షన్ వద్ద నుంచి గ్రామంలోకి వస్తుండగా అదే సమయంలో వైసీపీకి చెందిన ఎస్సీకాలనీవాసులు ఊరి బయటకు వెళుతున్నారు. ఆ క్రమంలో ఇరువర్గాలవారు ఒకరినొకరు రెట్టించుకోవడంతో ఘర్షణ ప్రారంభమైంది. విషయం తెలుసుకొన్న ఇరువర్గాలవారు ఘటనా స్థలానికి చేరుకొని కొట్లాటకు దిగడంతో గ్రామంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. టీడీపీ వర్గానికి చెందిన నలుగురికి, వైసీపీ వర్గానికి చెందిన నలుగురికి గాయాలవ్వడంతో వెంటనే వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొన్న ఎస్ఐ సురేష్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాల వారిని వారించి అక్కడి నుండి ఇళ్ళకు పంపించి శాంతి భద్రతలను అదుపులోకి తెచ్చారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.


గుంటూరులోని ఆలయంలో పూజలు చేస్తున్న రామాంజనేయులు దంపతులు

మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే బూర్ల దంపతులు

పెదనందిపాడు, జూన్ 9: సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ సాధించిన ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, జయమ్మ దంపతులు నాగులపాడు సుబ్రహ్మణ్యేశ్వస్వామి దేవస్థానంలో ఆదివారం మొక్కు తీర్చుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నామినేషన్ ముందు రోజు స్వామి వారిని దర్శించుకుని మొక్కుకున్నారు. అర్చకులు పాటిబండ్ల త్రినాథ్‌శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు బూర్ల దంపతులకు స్వామి వారి పట్టువస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ, ముద్దన నగరాజకుమారి, సంగం డెయిరీ డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు, తెలుగురైతు కార్యదర్శి మోపర్తి చెంచయ్య, బండి నాగబాబు, రావి శివరామకృష్ణయ్య, పెంట్యాల శ్రీధర్, పాటిబండ్ల మురళీ, పాటిబండ్ల రాంబాబు, చాగంటి సత్యహర్ష, ఆళ్ళ ఫణిబాబు, కాంద్రు ప్రసాద్, ఉమా, బండి కిరణ్, మాదినేని శౌరిబాబు, ఆముదాలపల్లి నరేంద్ర భీమినేని రవి పాల్గొన్నారు.

స్వామివారి సేవలో రామాంజనేయులు

గుంటూరు(ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా గెలుపొంది న బూర్ల రామాంజనేయులు గుంటూరు 46వ డివిజన్లోని అన్నపూర్ణ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సతీసమేతంగా పూజలు నిర్వహించారు. స్వామిమారి ఆశీర్వాదంతోనే తాను గెలుపొందానన్నారు. తనను గెలిపించిన ప్రజలకు మంచి సేవలందిస్తానని అన్నారు. కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ ఎన్.బాలాజి, సురేశ్, కోటి, గుడి ఈవో, సభ్యులు పాల్గొన్నారు.


ర్యాంకర్లకు నగదు పురస్కారాలు అందజేస్తున్న భాష్యం రామకృష్ణ

జేఈఈ అడ్వాన్స్‌లో

సత్తాచాటిన భాష్యం విద్యార్థులు

● నగదు పురస్కారాలు అందించిన చైర్మన్ భాష్యం రామకృష్ణ

గుంటూరు(విద్య), జూన్ 9: మెరుగైన విద్యాబోధన అందిస్తు దేశానికి ఉత్తమపౌరుల్ని అందించడమే లక్ష్యమని, తద్వారా గుంటూరు ఖ్యాతి జాతీయ స్థాయిలో నిలపడమే భాష్యం విద్యాసంస్థల లక్ష్యమని చైర్మన్ భాష్యం రామకృష్ణ పేర్కొన్నారు. జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదివారం గుంటూరులోని మెయిన్‌క్యాంపస్‌లో అభినందించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ ఈ ఏడాది పది, ఇంటర్, జేఈఈ మెయిన్స్, నీట్ ఇలా విడుదలైన అన్ని ఫలితాల్లో భాష్యం విద్యార్థులు మేటీగా నిలిచారని తెలిపారు. తాజాగా విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఎం.సాయియశ్వంత్ రెడ్డి ఓపెన్ కేటగిరిలో జాతీయ స్థాయిలో 50వ ర్యాంకు, ఎం.జిష్ణుసాయి 62వ ర్యాంకు సాధించారని తెలిపారు. రిజర్వేషన్ కేటగిరిలో ఎం.సాయియశ్వంత్‌రెడ్డి 5వ ర్యాంకు, పి.గౌతమి 19వ ర్యాంకు, కె.శ్రేయ 23వ ర్యాంకు, కె.జాషువా వివేక్ 26వ ర్యాంకు, జి.జాన్ 36వ ర్యాంకు, ఎం.అర్జున్‌కుమార్ 37వ ర్యాంకు, కె.హర్షిత 43వ ర్యాంకు, కె.చైతన్య 52వ ర్యాంకు, పి.శ్యామ్ 61వ ర్యాంకు, డి.భరత్‌చంద్ర 86వ ర్యాంకులు సాధించారని వివరించారు. ఇంకా జాతీయ స్థాయిలో 100లోపు 12 ర్యాంకులు. 200లోపు 20, 500లోపు 51 , 1000లోపు 86, 2000లోపు 107, 5000లోపు 193 ర్యాంకులు సాధించి సత్తాచాటరని తెలిపారు విద్యార్థులను చైర్మన్ భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావులు విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా జాతీయస్థాయి ర్యాంకులు సాధించిన ఎం.సాయియశ్వంత్‌రెడ్డి, ఎం.జిష్ణుసాయిలకు చేరో రూ. 5 లక్షలు నగదు పురస్కారాలు అందజేసి, వారి తల్లిదండ్రుల్ని సత్కరించారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల డైరెక్టర్ భాష్యం హనుమంతరావు, భాష్యంఐఐటి జేఈఈ అకాడమికోఆర్డినేటర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.75 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	152, 161, 173
చికెన్ విత్ స్కిన్	294.00
చికెన్ స్కిన్ లెస్	304.00

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



శ్రీ వీర్లంకమ్మతల్లి పూజలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

శ్రీ వీర్లంకమ్మతల్లి వేడుకలలో పాల్గొన్న నరేంద్రవర్మ

కర్లపాలెం, జూన్ 9 : గ్రామదేవతల మొక్కుబడులను తీర్చుకోవటం అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించటం ద్వారా ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండలంలోని పెదపులుగువారిపాలెంలో అక్కలవారి ఈలవేల్పు శ్రీవీర్లంకమ్మతల్లి ప్రధాన వార్షికోత్సవ కొలుపుల వేడుకలలో నరేంద్రవర్మ పాల్గొని ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి గుడి వద్ద పల్నాటి బ్రహ్మనాయుడు, నాయకురాలు నాగమ్మ వేషధారణలతో అలరించారు. జలబిందెలు, మొక్కుబడులు చెల్లించారు. సంబరాలను ఘనంగా నిర్వహించారు. నరేంద్రవర్మ అమ్మవారికి నారికేళఫలాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు, అక్కలవారి కుటుంబీలకు నరేంద్రవర్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అక్కల వెంకటరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పిట్ల వసంతరెడ్డి, రమణారెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెబ్ కౌన్సెలింగ్ విధానాన్ని రద్దు చేయాలి

● ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాసరావు

బాపట్ల, జూన్ 9 : ఉపాధ్యాయుల బదిలీల విషయంలో వెబ్ కౌన్సెలింగ్ విధానాన్ని రద్దు చేసి మాన్యువల్ విధానం ద్వారా చేపట్టాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాసరావు కోరారు. ఎస్టీయూ 78వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాపట్ల మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం ఉపాధ్యాయులు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమానికి బడుగు శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ పీఆర్సీ, డీఏ, ఏపీజీఎల్ఐసీ, సరండర్ లీవ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. కరోన సమయంలో మృతి చెందిన ఉపాధ్యాయ కుటుంబాలకు క్యాంపన్సేటివ్ ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. 2024 జూలై నుంచి పీఆర్సీ ప్రకటించి అమలు చేయాలన్నారు. 117వ జీవోను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.ఉదయ్‌శంకర్, బి.వెంకటేశ్వర్లు, పివి.నాగరాజు, గవిని శ్రీనివాసరావు, ఎన్‌బి.సుభానీ, ఎవి.నారాయణ, తోటకూర వీరాంజనేయులు, వెంకటరంగం, ఎస్.ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ జెండా ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

నూతన పాలకులకు మాజీ సైనిక సంక్షేమ సంఘం శుభాకాంక్షలు

బాపట్ల, జూన్ 9 : సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించి నూతనంగా ఏర్పాటు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆదివారం జరిగిన సమావేశంలో శుభాకాంక్షలు తెలియజేసింది. సంఘ జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వహించే పోలీసులకు సహకరించిన మాజీ సైనికులను ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించటం సంతోషదాయకమన్నారు. బాపట్ల జిల్లా నుంచి అడిగిన వెంటనే ఎన్నికల విధులు నిర్వహించిన 65 మంది మాజీసైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. బాపట్ల ఎమ్మెల్యేగా గెలుపొందిన వేగేశన నరేంద్రవర్మకు శుభాకాంక్షలు తెలియజేసి బాపట్ల అభివృద్ధిలో తమవంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు తదితరులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కర్లపాలెం, జూన్ 9 : మండలంలోని చింతాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి 1997-1998 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని కర్లపాలెం శ్రీపెద్దింటమ్మ తల్లి కల్యాణమండపంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూర్వవిద్యార్థులందరూ కలిసి ఒకరినొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మిత్రులను ఆలింగనం చేసుకొని ఆనందం వ్యక్తం చేశారు. గురువులకు పాదపూజ చేసి దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆత్మీయ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

మోదీ ప్రధాని కావటంపై బీజేపీ నేతల హర్షం

బాపట్ల, జూన్ 9 : కేంద్రంలో నరేంద్రమోదీ తిరిగి మూడోసారి ప్రధానమంత్రి కావటంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సంబరాలు నిర్వహించారు. శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీసమేత క్షీరభావన్నారాయణస్వామికి పూజలు చేసి ఆనందోత్సాహాలతో బాణా సంచా కాలుస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం విధాన నిర్ణయాలు తీసుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడటంపై హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి అజెండాతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళతాయన్నారు. కార్యక్రమంలో బి.బాబునాగేంద్ర, నాళం నరేష్, కామరాజుగడ్డ శ్రీనివాస్, బ్రహ్మాండం బాలనారాయణ, నరాలశెట్టి శ్రీనివాస్, నటరాజన్, కొర్రా రామకృష్ణ, రావూరి నరసింహవర్మ, కాశీ పాల్గొన్నారు.



బాపట్ల రథంబజారులో స్వీట్‌లు తినిపిస్తున్న బీజేపీనాయకులు

వరకట్నం వేధింపులపై కేసు నమోదు

బాపట్ల రూరల్, జూన్ 9 : వరకట్నం వేధింపులపై మహిళ ఫిర్యాదు మేరకు బాపట్ల రూరల్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. బాపట్ల మండలం నందిరాజుతోట గ్రామానికి చెందిన అవినాష్ అదే గ్రామానికి చెందిన వాసంతిని 2002లో వివాహం చేసుకున్నాడు. అయితే అతను వరకట్నం తీసుకురావాలని వేధించటంతో భార్య వాసంతి పోలీసులకు ఫిర్యాదు చేయగా బాపట్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

చెన్నకేశవనగర్‌లో అధ్వానంగా రహదారులు

● పట్టించుకోని అధికారులు

● ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం శూన్యం



అభివృద్ధికి నోచుకోని చెన్నకేశవనగర్ కాలనీ రహదారి

చెరుకుపల్లి, జూన్ 9 : రహదారులను అభివృద్ధి పరచటంలో పాలకులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని చెన్నకేశవనగర్‌కాలనీ వాసులు విమర్శిస్తున్నారు. చెరుకుపల్లి పంచాయతీకి కూతవేటు దూరంలో ఉన్న కాలనీలకు కూడా మౌలిక వసతులు కల్పించకపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. గత టీడీపీ ప్రభుత్వం 280 మందికి నివేశన స్థలాలు అందించింది. 120 కుటుంబాలు గృహాలు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారు. కాలనీకి వెళ్ళే రహదారికి ఇరువైపులా బరమ్స్ కూడా టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశారు. అయితే వైసీపీ పాలకులు రహదారి అభివృద్ధిని గాలికి వదిలేశారు. దీంతో కాలనీలోకి రాత్రిపూట రాకపోకలు సాగించలేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో రోడ్లను అభివృద్ధి చేయకపోయినా చెరుకుపల్లి నుంచి కాలనీలోకి వచ్చే దారిని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. రానున్న వర్షాకాలంలో కాలనీకి వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని కాలనీ వాసులు వాపోతున్నారు. రహదారులు లేక ఒక వైపు తాగునీటి పైపుల ద్వారా కాలనీకి అందించాల్సిన తాగునీటిని కూడా 2 రోజులు, 3 రోజులకు ఒకసారి అందించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని, ప్రజలు ప్రతి రోజూ ఒక పూటైనా నీరు అందించే విధంగా చొరవ చూపాలని పంచాయతీ అధికారులకు విన్నవించుకుంటున్నా ఫలితం లేకుండాపోయిందని విమర్శిస్తున్నారు. కాలనీలోని గృహాలకు ఇంటి పన్నులు కూడా కట్టించుకుంటున్న అధికారులు తాగునీటి సమస్యలో ఎందుకు చొరవ చూపటంలేదో అర్థం కాని ప్రశ్నగా మిగిలిందని ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు తాగునీటిని ఏర్పాటు చేసి రహదారులు వేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



గుంతలతో అధ్వానంగా ఉన్న మట్టి రోడ్డు

శ్రీ పెద్దింటమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించిన నాయకులు

కర్లపాలెం, జూన్ 9 : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం భారీ మెజార్టీతో విజయం సాధించటంతో శ్రీపెద్దింటమ్మ అమ్మవారికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడులు తీర్చుకుంటున్నామని జనసేన నాయకులు గొట్టిపాటి శ్రీకృష్ణ, కుంటా రత్నబాబు సంయుక్తంగా తెలిపారు. శ్రీపెద్దింటమ్మ అమ్మవారికి ఆదివారం టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు నారికేళఫలాలు సమర్పించి కూటమి ఘన విజయం సాధించినందుకు అమ్మవారికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. రాబోయే 5 సంవత్సరాలలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందేలా ఆశీస్సులు ఇవ్వాలని అమ్మవారిని వేడుకున్నామని నాయకులు తెలిపారు. ఈ క్రమంలో భాగంగానే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీకి 21 అసెంబ్లీ సీట్లకు అన్ని సీట్లు సాధించటంపై దమ్మనవారిపాలెం గ్రామంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, గరిగంటి శ్రీనివాసులు, తాండ్ర రాధాకృష్ణ, సాయిన రాంబాబు, గుర్రాల వెంకటరామారావు, గుర్రాల లక్ష్మీనారాయణ, గుర్రాల అప్పారావు, మాడ నాగాంజనేయులు, గరిగంటి శ్రీనివాసరావు, మునిపల్లి చిన్న, కుంటా సూరయ్య, ఎస్.రాంబాబు, జి.వెంకట్రావు, బి.వెంకటేష్, జి.వినాయక, తాండ్ర రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవత ఆలయ వార్షికోత్సవం

అమృతలూరు, జూన్ 9 : మండలంలోని గోవాడ గ్రామ దేవత శ్రీబండ్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్థులకు అన్నదానం జరిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంతోపాటు, వేమూరు శాసనసభ్యులుగా నక్కా ఆనందబాబు గెలుపొందడంతో అమ్మవారికి మహిళలు టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



శ్రీ పెద్దింటమ్మ అమ్మవారికి నమస్కరిస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు



గ్రామ దేవతకు టెంకాయలు కొడుతున్న మహిళలు

శ్రీబగళాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు

పిట్టలవానిపాలెం, జూన్ 9 : మండల పరిధిలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారికి ఆదివారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీలకు సంబంధించిన భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీబగళాముఖి అమ్మవారికి పూజ కార్యక్రమాలు నిర్వహించుకొని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సీనియర్ సహాయకులు కె.శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీబగళాముఖి అమ్మవారు

శ్రీ పెద్దింటమ్మ అమ్మవారికి వెండికవచం బహూకరణ

కర్లపాలెం, జూన్ 9 : మండలంలోని నల్లమోతువారిపాలెంలో ఉన్న శ్రీపెద్దింటమ్మ అమ్మవారికి గుర్రాల ఇంటిపేరుగల అన్నాచెల్లెల్లు రూ.5 లక్షలతో వెండి కవచం బహూకరించారు. ఆ కవచను ఆదివారం శ్రీపెద్దింటమ్మఅమ్మవారికి ఆలయ పూజారులు ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, విశేష పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు.



శ్రీపెద్దింటమ్మఅమ్మవారికి గుర్రాల బ్రదర్స్ అందజేసిన వెండి కవచం

అమరావతి పనులు పునఃప్రారంభించటం హర్షణీయం

● ఊరూరా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి

బాపట్ల, జూన్ 9 : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులు పునఃప్రారంభించటం హర్షణీయమని ఊరూరా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని వెదుళ్ళపల్లి చైతన్యభవన్‌లో ఆదివారం జనవిజ్ఞానవేదిక యూత్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి వెంకటేశ్వరరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా మూడురాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఇంకా కొలువు తీరలేదు. అయినప్పటికి అమరావతిలో ఐదేళ్ళ తర్వాత పనులు ప్రారంభించటం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో కె.సుభాష్‌చంద్రబోస్, బ్రహ్మారెడ్డి, కార్తీక్, రాయప్ప, వివేక్, సిద్దార్థ, మస్తాన్‌వలి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు ఆహార ప్యాకెట్‌లు పంపిణీ

బాపట్ల, జూన్ 9 : పట్టణ, మండలంలోని నిరుపేద కుటుంబాల వారికి జేసీఎస్‌ఎంఎం సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆహార ప్యాకెట్‌లు పంపిణీ చేశారు. పట్టణంలోని డంపింగ్ యార్డు వద్ద, కాల్వకట్ట మీద పూండ్ల గ్రామంలోని కాల్వకట్టలపై నివాసం ఉంటున్న గిరిజన కుటుంబాలకు అధ్యక్షుడు కన్నెగంటి జాన్‌వెస్లీ ఆహార ప్యాకెట్‌లు అందజేశారు. చిన్నసాయం అయినా పెద్ద మనసుతో చేయాలనే సంకల్పంతో తాము సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలలో ఈ విధంగా పేదలకు ఆహారం అందించటం తమకెంతో సంతృప్తినిస్తుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కె.సుజాత, జి.జయపాల్, గోపిరాజు, శరత్, జోసఫ్ పాల్గొన్నారు.



కాల్వకట్టలపై నివాసం ఉంటున్న యానాదుల కుటుంబాలకు ఆహార ప్యాకెట్‌లు పంపిణీ చేస్తున్న జేసీఎస్‌ఎంఎం సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు కన్నెగంటి జాన్‌వెస్లీ తదితరులు



హెల్మెట్‌లు అందజేస్తున్న జీఎస్సార్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత గుండ్రెడ్డి శివ

యువతరం స్వయం ఉపాధి అలవర్చుకోవాలి


● జీఎస్సార్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత గుండ్రెడ్డి శివ

బాపట్ల, జూన్ 9 : యువతరం స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని జీఎస్సార్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత గుండ్రెడ్డి శివ అన్నారు. పట్టణంలో కె.సునీల్ ఏర్పాటు చేసుకున్న జవోరైడ్స్ యాప్‌ను ఆదివారం శివ ప్రారంభించి యువకులకు హెల్మెట్‌లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల ప్రజలు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ప్రయాణాలను కొనసాగించాలని కోరారు. అనంతరం టీషర్ట్‌లు, హెల్మెట్‌లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కె.సునీల్, మాజీ కౌన్సిలర్ చింతా కిషోర్‌కుమార్, మల్లంపాటి గోపికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి తెగిన యువకుడి కాళ్లు

బాపట్ల, జూన్ 9 : బాపట్ల రైల్వేస్టేషన్‌లో ఆదివారం తెల్లవారుజామున రైలు కిందపడి ఓ యువకుడి రెండు కాళ్ళు తెగిపోయాయి. స్థానికులు గుర్తించి 108 ద్వారా ఏరియా వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించటంతో మెరుగైన చికిత్స నిమిత్తం క్షతగాత్రుడిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం క్షతగాత్రుడు బాపట్ల పట్టణంలోని శారదాపురి కాలనీకి చెందిన షేక్ సైదాగా గుర్తించినట్లు తెలిపారు.

పేదలకు బియ్యం..



బియ్యం పంపిణీ చేస్తున్న నవతరం పార్టీ నాయకులు

బాపట్ల,జూన్ 9 : నవతరం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని 3వ వార్డు రాజీవ్‌గాంధీకాలనీలో పేద కుటుంబాల వారికి బియ్యం పంపిణీ చేశారు. పార్లమెంట్ నాయకులు నలమాల తిరుపతిరావు, అసెంబ్లీ ఇన్‌చార్జి షేక్ కరీం తదితరులు కలిసి పేదలకు తమవంతు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్.గోపాల్, కె.నరేంద్ర, పి.సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్‌కు బాపట్ల జనసేన నాయకుల అభినందనలు



తెనాలి ఎమ్మెల్యే మనోహర్‌తో వెంకటశివన్నారాయణ

బాపట్ల, జూన్ 9 : తెనాలి ఎమ్మెల్యేగా విజయం సాధించిన నాదెండ్ల మనోహర్‌ను బాపట్ల జనసేన సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. జనసైనికులు సేవలో ముందుంటారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

సంప్రదించండి 99854 11227 99854 02292

వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అనగాని

రేపల్లె, జూన్ 9 : సార్వత్రిక ఎన్నికల్లో మూడోసారి భారీ మెజార్టీతో గెలుపొందటంతో ఆదివారం ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో తలనీలాలు స్వామి వారికి సమర్పించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని రానున్న రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి చెందేలా, ప్రజలు సుఖసంతోషాలతో ఉండే విధంగా పరిపాలన కొనసాగాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ఆయన వెంట సోదరుడు శివప్రసాద్, టీడీపీ నాయకులు దండుప్రోలు పిచ్చియ్య, మరికొందరు టీడీపీ నాయకులు ఉన్నారు.



తిరుమలలోని వెంకటేశ్వరస్వామి సన్నిధిలో మొక్కుతీర్చుకున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

అనగాని విజయంతో చర్చిల్లో మిఠాయిలు పంపిణీ

రేపల్లె, జూన్ 9 : మండలంలోని పేటేరు గ్రామంలో నెలకొన్న అన్ని చర్చిల్లో అనగాని హ్యాట్రిక్ సాధించటంతో రెబ్బా కోదండరామ్, టీడీపీ నాయకుడు ఆదివారం మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌కు మంత్రి పదవి రావాలంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అనగాని గెలుపుతో పేటేరులోని చర్చిల్లో మిఠాయిలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

మురళీకృష్ణకు అభినందనల వెల్లువ

కొల్లూరు, జూన్ 9 : కొల్లూరు మండలంలో టీడీపీ కూటమి గెలుపు కోసం విశేష కృషి చేసిన మండల పార్టీ అధ్యక్షులు ఘైనేని మురళీకృష్ణను పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఆదివారం కొల్లూరులోని 156 వ పోలింగ్ బూత్ పరిధిలోని టీడీపీ కార్యకర్తలు మురళీకృష్ణను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని దుశ్శాలువాలతో సత్కరించారు. వేమూరు శాసన సభ్యునిగా నక్కా ఆనందబాబును గెలిపించడంతో పాటు నియోజకవర్గంలోని కొల్లూరు మండలంలో కూటమికి అత్యధిక మెజారిటీ సాధించినందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలు వేసి దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఐటీడీపీ అధికార ప్రతినిధి యడ్ల శ్రీనివాస్, విప్పర్ల శ్రీలక్ష్మి, సీనియర్ నాయకులు పెదపూడి నాగరాజు, కొమ్ము తులామాను, గుమ్మడి శ్రీనివాసరావు, భార్గవతేజ, బుచ్చిరాజు, ఆనంద్, గుమ్మడి ప్రసాద్, కంచర్ల పున్నారావు, వెంకట్రావు, తుమాటి కిషోర్ పాల్గొన్నారు.



టీడీపీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణను సత్కరించిన కార్యకర్తలు

శ్రీపోలేరమ్మతల్లికి మొక్కుబడులు

బాపట్ల, జూన్ 9 : శ్రీ పోలేరమ్మతల్లికి మొక్కుబడుల కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని భీమావారిపాలెం శ్రీకోదండరామస్వామి దేవాలయం దగ్గర నుంచి అమ్మవారి ప్రభతో భక్తులు ఊరేగింపుగా చద్ది, నైవేద్యాలతో కనకతప్పెట్లతో ఊరేగింపుగా బయలుదేరి బాపట్ల గ్రామ అధిష్ఠాన దేవత శ్రీపోలేరమ్మతల్లికి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మొక్కులు తీర్చుకునేందుకు ఊరేగింపుగా వెళుతున్న భక్తులు

రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటు

రేపల్లె, జూన్ 9 : ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. నిజాంపట్నం మండలం బొర్రావారిపాలెంలో ఆదివారం రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పత్రికా రంగంలో అలుపెరగని పోరాటం చేసి న్యాయం వైపు నిలబడి మహోన్నతమైన వ్యక్తిగా ఎదిగారన్నారు. నిజాన్ని నిర్భయంగా చెప్పే రామోజీరావు మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు అన్నారు. తెలుగు భాష పరిరక్షణకు ఎనలేని కృషి చేశారని, పత్రికా రంగంతో పాటు సినీరంగం, రామోజీ ఫిల్మ్ సిటి ఏర్పాటుతో పాటు మార్గదర్శి ద్వారా ఎంతోమంది ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు

విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

తెనాలి అర్బన్, జూన్ 9 : 10వ తరగతిలో ప్రతిభ చూపిన 80 మంది విద్యార్థులకు ఆదివారం ఉపకార వేతనాలు, బ్యాగ్‌లు, మెడల్స్, నోట్‌పుస్తకాలు, బుక్స్ ప్యాడ్స్ అందజేశారు. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో రజక వలంటీర్ సర్వీస్ సొసైటీ 7వ వార్షికోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వల్లూరి లక్ష్మీపతి చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్య అభ్యసించాలని, మంచి ఉపాధి అవకాశాలు అందుకోవాలని, పది మందికి సాయం చేసే స్థాయికి ఎదగాలన్నారు. కౌన్సిలర్లు విజయలక్ష్మి, లక్ష్మీలావణ్య, కొండవీటి శ్రీనివాసరావు, కె.ఏడుకొండలు, సొసైటీ అధ్యక్షులు పోతార్లంక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్, నాంచారయ్య పాల్గొన్నారు.

మెప్మా సభ్యుల పెట్టుబడికి లెక్కలేవీ..?

- రెండేళ్లు దాటినా చూపని జమాఖర్చులు
- రూ.10లక్షల సభ్యుల వాటా ధనం ఇక అంతేనా
- చెల్లించాలని సంఘాల డిమాండ్

అద్దంకి, జూన్ 9 : స్వయం సహాయక సంఘాల సభ్యుల పెట్టుబడితో మెప్మా ఆధ్వర్యంలో నడిపిన జగనన్న మహిళా మార్ట్ జమాఖర్చులు ఇంకా చూపకపోవడం పట్ల సభ్యుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఏటా జమాఖర్చుల లెక్కలు చూసి వచ్చే లభాలను సభ్యులకు పంచుతామని చెప్పి ఇంతవరకూ కనీసం లెక్కల విషయం చెప్పకపోవడం పట్ల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం పేదల ప్రజల ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లను వైసీపీ అధికారంలోకి వచ్చీరావడంతోనే మూసి వేయించారు. ఇంతటితో ఆగకుండా అద్దంకి పట్టణంలో ఉన్న అన్న క్యాంటీన్‌లో మెప్మా ఆధ్వర్యంలో 2022 ఫిబ్రవరి 3వ తేదీన జగనన్న మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేశారు. అద్దంకి పట్టణంలోని స్వయం సహాయక సభ్యులు సుమారు 8000 మంది ఉండగా ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.150 చొప్పున సుమారు 10.20 లక్షల రూపాయలు పెట్టుబడి నిధిని వసూలు చేశారు. ఆ డబ్బులతో సరుకులు కొనుగోలు చేసి అమ్మకాలను ప్రారంభించారు. బయట మార్కెట్‌లో ఉన్న సరుకుల ధర కంటే మహిళా మార్ట్‌లో ఒకింత ఎక్కువ ధరలు ఉండడంతో సభ్యులు కొనుగోళ్లపై అంతగా ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో మెప్మా అధికారుల ఒత్తిడితో ఆర్‌పీల ద్వారా నెలవారీ టార్గెట్‌లు విధించి సభ్యులతో సరుకులు కొనుగోలు చేయించారు. సభ్యులే పెట్టుబడి పెట్టి వాళ్లే


అద్దంకిలో మూసివేసిన మహిళా మార్ట్

ఎక్కువ ధరకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మార్ట్ ప్రారంభించే సమయంలో ఏటా జమా ఖర్చులు లెక్కలు చూసి వచ్చిన ఆదాయాన్ని సభ్యులకు పంచుతామని చెప్పారు. అయితే ఇప్పటికి రెండు సంవత్సరాలు దాటినా ఇంతవరకు సభ్యులకు జమాఖర్చులు లెక్కలు చెప్పలేదు. ఒక వేళ ఆదాయం వచ్చి ఉంటే ఇంతవరకు ఏ ఒక్క సభ్యురాలికి కూడా పంపిణీ చేయలేదు. ఎన్నికలలో వైసీపీ ఓటమిపాలై టీడీపీ అధికారంలోకి రావడంతో పలువురు టీడీపీ శ్రేణులు మహిళా మార్ట్ జగనన్న మహిళా మార్ట్‌గా ఉండడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. అదే సమయంలో సభ్యులపై ఒత్తిడి చేసి సరుకులు కొనుగోలు చేయిస్తున్నారని ఫిర్యాదులు అందడం, మరలా అన్న క్యాంటీన్‌లు తెరిచే అవకాశం ఉండడంతో మున్సిపల్ అధికారులు రెండు రోజుల కిందట మహిళా మార్ట్‌పై ఉన్న బోర్డును తొలగించడంతో పాటు మార్ట్‌ను మూసి వేయించారు. ఈ నేపథ్యంలో మార్ట్‌లో ఉన్న సరుకుల నిల్వలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మహిళా మార్ట్‌ను నిర్వహిస్తున్న వ్యక్తులు అందులో ఉన్న సరుకులను ఎటో దాటవేశారేమోనన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సభ్యుల పెట్టుబడితో నిర్వహిస్తున్నందున వారు కట్టిన వాటా ధనాన్ని తిరిగి ఇచ్చి వేయడంతో పాటు ఇప్పటి వరకు నిర్వహించిన అన్ని లావాదేవిలు, జమాఖర్చులు లెక్కలను వెంటనే చెప్పాలని పలువురు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సభ్యుల పెట్టుబడి నిధిని వెనక్కి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

తాత్కాలికంగా మూసివేత

అద్దంకిలో నిర్వహిస్తున్న మహిళామార్ట్ ను ఇటీవల తాత్కాలికంగా మూసి వేయటం జరిగింది. సభ్యుల నుండి 10.20 లక్షల రూపాయల పెట్టుబడి నిధి తో నిర్వహించటం జరుగుతుంది. తొలి ఏడాది కి సంబంధించి ఆడిట్ జరిగింది. గత ఆర్థిక సంవత్సరం కు సంబంధించి ఆడిట్ ఇంకా జరగలేదు. అన్ని విషయాలను ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకుపోయి వారి ఆదేశాల మేరకు నడుచుకోవటం జరుగుతుంది. మార్ట్ లో ఉన్న నిల్వ ఉన్న సరుకులు అక్కడే ఉన్నాయి.

- ఫణికుమారి, సీఎంఎం, మెప్మా, అద్దంకి


రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకున్న ఈపురుపాలెంవాసులు

స్ట్రయిట్ కట్ కట్టను కొడితే ఉప్పెనే

పనులను అడ్డుకున్న గ్రామస్థులు

చీరాల, జూన్ 9 : ఈపురుపాలెం వద్ద స్ట్రయిట్ కట్ కరకట్టను కొడితే ఉప్పెనలను ఆపలేమని జడ్పీటీసీ మాజీ సభ్యుడు జీ చంద్రమౌళి అన్నారు. 167ఏ వాడరేవు, పిడుగురాళ్ల రోడ్డు నిర్మాణంలో భాగంగా చేపట్టిన పనులను ఆదివారం చంద్రమౌళి ఆధ్వర్యంలో గ్రామస్థులు అడ్డుకున్నారు. కుందేరు కరకట్టలను తవ్వితే పొంచి ఉన్న ప్రమాదాన్ని వివరించారు. ఉన్నతాధికారులకు తెలపాలని స్థానిక అధికారులకు చెప్పారు. తమ మాటను పెడచెవిన పెడితే పొంచి ఉన్న ప్రమాదాన్ని వివరించారు. అందుకు సంబంధించి 167ఏ నిర్మాణదారులు తాత్కాలికంగా పనులు నిలిపివేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆలయం చుట్టూ నైవేద్యాలతో ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

ఘనంగా పోలేరమ్మ తిరునాళ్ల

కడవకుదురు, జూన్ 9 : మండలంలోని కడవకుదురు, సోపిరాల గ్రామాల్లోని పోలేరమ్మ అమ్మవార్ల తిరునాళ్ల వార్షికోత్సవ పూజలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కడవకుదరు గ్రామంలోని సీతాలక్ష్మణ్ హనుమత్ సమేత కోదండ రామస్వామి దేవస్థాన ప్రాగంణంలోని మహాలక్ష్మీ అమ్మవారికి వేద పండితులు మాజేటి సాయిరాం శర్మ ఆధ్వర్యంలో మాల్లాది శేఖరబాబు దంపతులచే శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అంకమ్మ, పోతురాజు శిలల వద్ద పూజలు నిర్వహించారు. మహిళలు ఉదయం సద్ది, సాయంత్రం వడపప్పు, పానకాలను మంగళవాయిద్యాలు, కనకతప్పెట్లలతో గ్రామంలోని పురవీధుల గుండా అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లి పూజలు నిర్వహించి, మొక్కుబడులు తీర్చుకున్నారు. సోపిరాల గ్రామంలో మహిళా భక్తులు సద్దులు, వడపప్పు, పానకాలను ఊరేగింపుగా గుండా అమ్మవారి ఆలయానికి తీసుకొని వెళ్లి పూజలు నిర్వహించారు. ఆలయ పూజార్లు పోలేరమ్మ అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు. ఆలయాల నిర్వహణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

వైభవంగా రేణుకాంబ వార్షికోత్సవం


రేణుకాంబకు పూజలు చేస్తున్న జంపని కుటుంబసభ్యులు

యద్దనపూడి (మార్టూరు) జూన్ 9 : యద్దనపూడి మండలం చింతపల్లిపాడు గ్రామంలో ఆదివారం రేణుకాంబ అమ్మవారి 9వ వార్షిక వేడుకలను జంపని కుటుంబాలవారు వైభవంగా నిర్వహించారు. ఏటా జంపని కుటుంబసభ్యులు రేణుకాంబ అమ్మ వారి వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. అందులో భాగంగా ఈ ఏడాది నిర్వహించిన కార్యక్రమానికి ఈ ప్రాంతంలోని జంపని కుటుంబాల వారు భారీగా కార్యక్రమానికి తరలివచ్చారు. ముఖ్యంగా అమ్మ వారి ఆలయంలో దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అర్చనలు, యోగాలు, తదితర పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దాదాపుగా 600 మందికి పైగా కుటుంబాలవారు విచ్చేశారు. కార్యక్రమం అనంతరం భారీగా అన్నదానం ఏర్పాటుచేశారు.

ముగిసిన భరతనాట్యం శిక్షణ


భరతనాట్యం చేస్తున్న చిన్నారులు

అద్దంకి, జూన్ 9 : స్పందన సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భరతనాట్యం వేసవి శిక్షణా తరగతులు ఆదివారం ముగిసాయి. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో గ్రావటీ స్కూల్ వ్యవస్థాపకులు శ్రీనివాసరెడ్డి, స్పందన సేవాసమితి అధ్యక్షుడు కూకట్ల సుబ్బారావు, కోటేశ్వరమ్మ, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మెళకువలు నేర్చుకోండి

మేదరమెట్ల, జూన్ 9 : ఫార్మా పరిశ్రమలో పని చేయడానికి అవసరమైన మెళకువలరె నేర్చుకోవాలని ఫార్మా విద్యార్థులకు ఎంఎస్ఎన్ ల్యాబొరేటీస్ వైస్ చైర్మన్ దేసు శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం దైవాలరావూరులోని కిరణ్‌జ్యోతి రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫార్మా విద్యార్థులకు నిర్వహించిన అ వగాహన సదస్సులో అయన మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫార్మా చదువుతున్న విద్యార్థులు భవిషత్‌లో పార్మారంగంలో పని చేయాడానికి అవసరమైన కోర్సులు నేర్చుకోవాలన్నారు. ఇప్పటి నుంచే క్రమశిక్షణతో కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు సబ్జెక్ట్‌లో కూడా ప్రావీణ్యం సంపాదించే విధంగా ప్రణాళికలు వేసుకోవాలన్నారు. దైవాలరావూరు గ్రామానికి చెందిన విద్యార్థులందరూ భవిష్యత్‌లో ఉద్యోగ నియమకాలల్లో లక్ష్యాన్ని చేరుకోవడానికి అవసరమైన శిక్షణను అందిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కందెపు రాజశేఖర్ తెలిపారు. ఈ గ్రామంలో అన్ని రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులు ఉన్నారని వారి ద్వారా విద్యార్థులకు భవిష్యత్‌కు అవసరమైన అన్ని విషయాల్లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక విద్యార్థులతోపాటు వేద ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

గంగపాలెంలో వృద్ధుడి ఆత్మహత్య

బల్లికురవ, జూన్ 9 : మండలంలోని గంగపాలెం ఎస్సీ కాలనీలో పెయ్యల రామయ్య (64) చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం గ్రామానికి పక్కనే ఉన్న పొలాల్లో వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు గల కారణాలపై పలు అనుమానాలు ఉండగా, పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరపనున్నారు. అతని భార్య సులోచన మాత్రం తన భర్త వైసీపీ అధికారం కోల్పోవడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై రైటర్ అంజనేయులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగు మహిళల పాదయాత్ర

శింగరకొండలో మొక్కులు తీర్చుకున్న రెండు గ్రామాల శ్రేణులు

సంతమాగులూరు (అద్దంకి), జూన్ 9 : టీడీపీ అధికారంలోకి రావడం, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మరోసారి విజయం సాధించడంతో సంతమాగులూరు మండలం కుందుర్రు, పరిటాలవారిపాలెంకు చెందిన తెలుగు దేశం పార్టీ మహిళా నేతలు ఆదివారం శింగరకొండకు పాదయాత్రగా వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. సంతమాగులూరు మండలం కుందుర్రు, పరిటాలవారిపాలెంలకు చెందిన మహిళలు శనివారం ఉదయం గ్రామంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శింగరకొండకు పాదయాత్ర గా బయలుదేరారు. మధ్యాహ్నానికి శింగరకొండకు చేరుకున్న మహిళలు ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మహిళా నేతలు సుజాత, అనూరాధ, సుశీల, పద్మావతి, లక్ష్మి, అంజమ్మ పాల్గొన్నారు.


కుందుర్రులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి పాదయాత్రగా బయలుదేరిన మహిళలు

బాబు, గొట్టిపాటి గెలుపుతో పాదయాత్ర

బల్లికురవ : మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన టీడీపీ యువనేత చిట్టిపోతు నరేంద్ర ఆదివారం శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి పాదయాత్రగా వెళ్లారు. టీడీపీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ కావాలని ప్రసన్నాంజనేయస్వామికి మొక్కు కున్నారు. వారి గెలుపుతో చిట్టిపోతు నరేంద్ర పాదయాత్రగా శింగరకొండకు వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. యువనేతకు సంఘీబావంగా మహిళా కార్యకర్తలు నడిచారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అమరనేని కాశీవిశ్వనాథం, వినోద్, సుబ్బారావు పాల్గొన్నారు.


ఉప్పుమాగులూరు నుంచి పాదయాత్ర చేస్తున్న యువనేత చిట్టిపోతు


రామోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సాహితీ ప్రతినిధులు

అక్షరం ఉన్నంతవరకు రామోజీరావు బతికే ఉంటారు

అద్దంకి, జూన్ 9 : అక్షరం ఉన్నంతవరకు రామోజీరావు ప్రజల హృదయాలలో బతికే ఉంటారని రిటైర్డ్ ఆర్‌జేడీ, జానపద కళాపీఠం అధ్యక్షుడు ఉబ్బా దేవపాలన అన్నారు. నందమూరి కళాపరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం కమేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాక్రమంలో నందమూరి కళాపరిషత్ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగినేని రామకృష్ణ, మన్నే రామారావు, పలు సాహితీ సంస్థల ప్రతినిధులు జ్యోతి చంద్రమౌళి, అన్నమనేని వెంకటరావు, గాడేపల్లి దివాకర్‌దత్, చెన్నుపాటి రామాంజనేయులు, సందిరెడ్డి శ్రీనివాసరావు, ధూళిపాళ్ల వీరనారాయణ, మలాది శ్రీనివాసరావు, వీసీహెచ్ కోటయ్య, నర్రా గోపాల్, దామా హనుమంతరావు, నాదెండ్ల సుబ్బారావు, మాబు, పియ్ ఎఆర్ అంజనేయులు, చే బ్రోలు వెంకటసుబ్బయ్య, గోవాడ శ్రీకాంత్, చెన్నుపల్లి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


లీలా కుమారిని సన్మానిస్తున్న సంఘ సభ్యులు

విశ్వబ్రాహ్మణ మహిళలను చైతన్యవంతం చేయాలి

అద్దంకిటౌన్, మే 9 : విశ్వబ్రాహ్మణ మహిళలను కూడా చైతన్యవంతులను చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నామని దర్శి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ టీడీపీ సాధికార కమిటీ కన్వీనర్ తువ్వపాటి జనార్దనాచారి అన్నారు. ఆదివారం అద్దంకిలోని విశ్వబ్రాహ్మణ సంఘ కార్యాలయంలో సంఘ పట్టణ అధ్యక్షుడు పొన్నపల్లి బ్రహ్మానంద అధ్యక్షతన సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘ పట్టణ విశ్వబ్రాహ్మణ మహిళా కమిటీ అధ్యక్షురాలిగా లీలా కుమారిని నియమించారు. సార్వత్రిక ఎన్నికలల్లో విజయం సాధించిన కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు ఈ సందర్భంగా సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. సంఘ మహిళ అధ్యక్షురాలగా ఎన్నికైన లీలాకుమారిని సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో అద్దంకి టీడీపీ నాయకులు చెన్నుపల్లి కోటిలింగాచారి, చోడా వెంకటసుబ్బారావు, ఆళ్లగడ్డ వీరసుందరాచారి, ఏలూరు వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొండయ్యకు అభినందనలు

చీరాల, జూన్ 9 : ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యకు పలు విభాగాలకు చెందిన అధికారులు, ప్రజలు అభినందనలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో అభిమానుల అభినందనల మధ్య కొండయ్య ఉక్కిరిబిక్కిరయ్యారు. వేటపాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


కొండయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజలు


సోపిరాల రైల్వే గేటు సెంటర్‌లో బాణసంచాకాల్చుతున్న నేతలు

మోదీ ప్రమాణస్వీకారంపై హర్షం

చినగంజాం, జూన్ 9 : సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ ప్రజా కూటమి విజయం సాధించడంతోపాటు ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేయడంపై శ్రేణులు హర్షం ప్రకటించారు. రైల్వే గేటు సెంటర్‌లోని బీజేపీ కార్యాలయం వద్ద ఆదివారం రాత్రి కూటమి నాయకులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఉలిచి ఏసుబాబు, మంగతాయారు, కోటయ్య, జయరావు, శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వర్లు, సుబ్బారావు, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : ప్రధాన మంత్రిగా మోదీ ఆదివారం ప్రమాణస్వీకారం చేయడం పట్ల బాపట్ల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ రామకృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి పి.జగజ్జీవన్‌రావు, బీజేపీ మండల నాయకులు హరిబాబు, నల్లూరి కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, పార్థసారథి, పలువురు కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.


దుస్తులను అందజేస్తున్న సీనియర్ క్రీడాకారులు

కబడ్డీ క్రీడాకారులకు దుస్తుల అందజేత

చినగంజాం, జూన్ 9 : బాలకోటేశ్వర కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో వేసవి కబడ్డీ శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు క్రీడాదుస్తులను ఆదివారం పంపిణీ చేశారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మే 1వ తేదీ నుంచి జూన్ 9వ వరకు కబడ్డీలో క్రీడాకారులకు శిక్షణ ఇచ్చినట్లు కబడ్డీ క్లబ్ అధ్యక్షుడు మరప్రోలు గిరిబాబు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న 60 మంది క్రీడాకారులకు ప్రతి రోజు పౌష్టాకాహారం అందించినట్లు తెలిపారు. మున్నం శ్రీనివాసరెడ్డి (పీఈటీ) జ్ఞాపకార్థం వారి అల్లుడు మూలగాని శ్రీనివాసరెడ్డి కబడ్డీ క్రీడాకారులకు క్రీడాదుస్తులను అందచేశారు. సీనియర్ కబడ్డీ క్రీడాకారులు కుంచాల సుబ్బరామిరెడ్డి, ఆట్ల మునలారెడ్డి, ఆసోది వెంకారెడ్డిలను క్లబ్ తరుపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ కబడ్డీ క్రీడాకారులు బోగిరెడ్డి నాగంజనేయులు, దేశం సుబ్బారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

వృత్తిపై అంకితభావం ఉండాలి


వృత్తులలో నైపుణ్యం ప్రదర్శించిన వారిని సత్కరిస్తున్న రోటరీ

మార్టూరు, జూన్ 9 : మనం చేసే వృత్తిపట్ల మనకు గౌరవభావం ఉండాలని తద్వారా సమాజంలో బాధ్యతగల పౌరుడిగా గుర్తింపు పొందుతామని ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ జాష్టి వెంకట మోహనరావు అన్నారు. మార్టూరు రోటరీ క్లబ్ వారు వివిధ వృత్తులలో నైపుణ్యం ప్రదర్శిస్తూ సమాజంపట్ల బాధ్యతతో వ్యవహరిస్తున్న వివిధ రంగాలలో ఉన్న వారిని ఎంపిక చేసి సత్కరించారు. శనివారం రాత్రి ఎఫర్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిక చేసిన వారిని శాలువాకప్పి పూలమాలతో, రోటరీ జ్ఞాపికలతో సన్మానించారు. మోహనరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కూలినాలి చేసుకునే కార్మికులైన అడపా మల్లేష్ ఊర్వశి దంపతులను, ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే స్టాఫ్‌నర్సు నిర్మలను, ఎస్‌బీఐ మేనేజర్ వై.లెనిన్‌బాబును సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు తాళ్లూరి సాంబశివరావు, మద్దుమాల కోటేశ్వరరావు, చెన్నుపాటి బసవరాములు, ఎం.ఈశ్వరప్రసాద్, చెరుకూరి అంజిబాబు, జాష్టి అనూరాధ, తాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఫ్యాబ్రిక్స్ డిజైనింగ్‌పై శిక్షణ


మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాది నరేంద్ర కుమార్

పర్చూరు, జూన్ 9 : పర్చూరు రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు ఆధ్వర్యంలో స్థానిక రోటరీ భవనంలో ఉచిత ఫ్యాబ్రిక్స్ డిజైనింగ్, పెయింటింగ్ ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను ఆదివారం క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు ప్రారంభించారు. మహిళలకు వృత్తి విద్యారంగంలో శిక్షణ కల్పించి ఆర్థిక స్వావలంబన దిశగా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో మహిళలకు ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రముఖ సీనియర్ న్యాయవాది కొల్లా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ మహిళలకు ఎంతో ఉపయోగకరమైన ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, రోటరీ సభ్యులు గడ్డిపాటి శ్రీనివాసరావు, కోమటి ఆంజనేయులు, కుట్టు శిక్షణ నిపుణురాలు దగ్గుబాటి రాజ్యలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా చింతల



మార్టూరు, జూన్ 9 : స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్‌గా రాష్ట్ర అధ్యక్షునిగా మండలంలోని వలపర్ల జడ్పీ హైస్కూల్‌లో ఇంగ్లీష్ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న చింతల సుబ్బారావు ఏక గ్రీవంగా ఎంపికయ్యారు. ఆయన గతంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆదివారం తిరుపతిలోని టీపీఎం హైస్కూల్‌లో రాష్ట్ర కార్యవర్గసమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షునిగా చింతల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా పి.సర్వోత్తమరెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అదేవిధంగా గౌరవాధ్యక్షునిగా ఎన్.శరత్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జీ సౌరి రాయలు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మదన్మోహన్, మహిళా ప్రతినిధిగా బసవ సుజాత, ఉపాధ్యక్షుడిగా సీహెచ్.శివశంకర్ తదితరులు కమిటీలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు టీడీపీ కూటమి ప్రభుత్వానికి కృజ్ఞతలు తెలిపారు. అనంతరం 117 జీవోని రద్దుచేయాలని సీపీఎస్‌ను రద్దుచేయాలని, ఇంగ్లీష్ మీడియంతోపాటు తెలుగు మీడియంను కూడా ప్రవేశ పెట్టాలని నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదం

పేరాల(చీరాలటౌన్), జూన్ 9 : శనివారం అర్ధరాత్రి పేరాల మసీద్ సెంటర్‌లోని ఓ ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదం సంభవించింది. వివరాల్లోకి వెళితే పేరాలకు చెందిన పఠాన్ మస్తాన్ వలి ఎప్పటిలాగే శనివారం రాత్రి భోజనాలు చేసుకుని నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి మంటలు పెద్ద ఎత్తున వ్యాపిస్తుండడంతో అందరూ బయటకు వచ్చేశారు. ఈసమయంలో పలు గృహోపకరణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే సుమారు రూ.3లక్షలు వరకు ఆస్తినష్టం జరిగిందని యజమాని తెలిపారు.

కోటకు ఆర్యవైశ్య నేతల శుభాకాంక్షలు

అద్దంకి, జూన్ 9 : ఆర్య వైశ్య సంఘం ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షుడు కోట హనుమంతరావు ఆదివారం అద్దంకి వచ్చిన సందర్భంగా పలువురు స్థానిక ఆర్యవైశ్య సంఘం నేతలు కలిసి అభినందనలు తెలిపారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరపాటి రామకోటేశ్వరరావు, శింగరకొండ వాసవీ అన్నదాన సత్రం అధ్యక్షుడు భోజనపల్లి సత్యనారాయణ, అమరా భాను, గార్లపాటి కృష్ణ తదితరులు ఉన్నారు.


కోటకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు